క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని పలు ప్రాంతాలకు గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ పట్టణ ఏఈ సాయికృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిన్స్ కార్నర్ ఏరియా, మీనానగర్, విద్యానగర్, బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏరియా, రోడ్డుకు ఇరు ప్రక్కల వ్యాపార, వాణిజ్య సముదాయాలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంద న్నారు. విద్యుత్ వినియోగదారులు విషయాన్ని గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని వినతి

భువనగిరిటౌన్ : ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ బుధవారం హైదరాబాద్ బీఆర్‌కే భవన్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఏర్పాటైన వన్ మ్యాన్ కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణ జరగాలని గత 30 సంవత్సరాల నుంచి ఉద్యమిస్తున్నట్లు తెలిపారు.

మౌలిక వసతులు కల్పించాలి

వలిగొండ : మండలంలోని లోతుకుంటలో గల ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. బుధవారం పాఠశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నరేందర్, ఎండీ ఫ రీ న్, వనం భాను, వినయ్ సాయి పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

చౌటుప్పల్ రూరల్: మండలంలోని నేలపట్ల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో బుధవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గిరిధర్ బాబు,వెంకట్‌రెడ్డి,డాక్టర్ జయంత్, సాయికృష్ణ, వంశీకృష్ణ పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేత

మోత్కూరు : మోత్కూరు మాజీ సర్పంచ్ మేకల రాజేశ్వరరావు వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుమారుడు మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మేకల శశికుమార్ బుధవారం ఆ పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు అరవిందరాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటాచారి, రాంప్రసాద్, ఉప్పలయ్య, వెంకటయ్య, రామకృష్ణ, రవికుమార్, ప్రవీణ్, నర్సింహ్మా, శంకర్, లింగయ్య, వెంకట్, అశోక్ పాల్గొన్నారు.


చర్య తీసుకోవాలి

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని సైదాపురం గ్రామ శివారులో నక్ష బాట కాలువను మట్టితో పూడ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామస్థులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో రైతులు ఎగ్గిడి నర్సయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పశువుల్లో గర్భకోశ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మోత్కూరు : పశువుల్లో గర్భకోశ వ్యాధుల పట్ల పాడిరైతులు అప్రమత్తంగా ఉండాలని మోత్కూరు పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు ఎం.మోతీలాల్ అన్నారు. మండలంలోని సదర్శాపురంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ సహకారంతో ఏర్పాటు చేసిన పశు వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి సంతోష్‌కుమార్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ మర్రి మహేష్, నాగరాజు, అనిల్‌కుమార్, సతీష్, శ్రీనివాస్‌లు, కొమురయ్య, మల్లేష్, రైతులు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న రామకృష్ణ

మోటకొండూర్ : వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కల్పించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని ఐస్ లైన్డ్ రిఫ్రిజిరేటర్, వ్యాక్సిన్ నిల్వలను పరిశీలించారు. టీకాలు పిల్లలను క్షయ, డిఫ్తీరియా, పోలియో, హెపటైటిస్ వంటి వ్యాధుల నుంచి రక్షిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి విజయ్, యాకయ్య, ధనమ్మ, హారిక, నర్సయ్య, సూపర్‌వైజర్‌లు సుగుణ, అంజు, ఫార్మాసిస్ట్ మమత, సునీత తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సర్వే

చౌటుప్పల్ రూరల్: మండలవ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే బుధవారం కొనసాగింది. మండలంలోని కొయ్యలగూడెం గ్రామంలో ఎంపీడీఓ యాకుబ్ నాయక్ సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ప్రజలు గ్రామాల్లో సర్వే చేసే ఎన్యుమరేటర్లకు సహకరించాలని కోరారు.

అసంపూర్తిగా భవనాలు

రామన్నపేట : మండలంలోని పలు గ్రామాల్లో నిర్మించ తలపెట్టిన కమ్యూనిటీహాల్ భవనాల పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. మండల కేంద్రంలో గౌడ, వడ్డెర, ఎస్సీ, బుడగ జంగాల కమ్యూనిటీ హాల్స్‌ను నిర్మించేందుకు ప్రభుత్వం నుంచి గతేడాది నిధులు మంజూరయ్యాయి. మంజూరైన నిధుల మేరకు సంబంధిత కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేశారు. కొన్ని భవనాలు బేస్మెంట్లు వరకు..మరికొన్ని భవనాల శ్లాబ్ పనులు వరకు పూర్తయ్యాయి. మిగతా పనులు పూర్తి చేయడానికి నిధులు లేక పోవడంతో పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఈ భవనాలు పూర్తి చేయడానికి అదనపు నిధులు మంజూరు చేయాలని ఆయా కుల సంఘాల నాయకులు కోరుతున్నారు.



నిధానపల్లిలో పిల్లర్లదశలో నిలిచిపోయిన ఎస్సీ కమ్యూనిటీ హాలు





స్లాబ్ దశలో నిలిచిపోయిన గౌడ, వడ్డెర సంక్షేమ సంఘం భవనాలు

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

● ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఆరూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనల మేరకు తేమ శాతం ఉన్న ధాన్యాన్ని తొందరగా తూకాలు వేయించాలన్నారు. మిల్లు యజమానులు సకాలంలో దిగుమతులు అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి బిల్లులు తొందరగా చెల్లింపులు చేయాలని సూచించారు. ఈ కార్యమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, సివిల్ సప్లయ్ అధికారులు వనజాత, జగదీశ్, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి పాల్గొన్నారు.



వలిగొండ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



బొమ్మలరామారం : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి

బొమ్మలరామారం : ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్‌లు, గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలన్నారు. రైతులకు కనీస మౌలిక వసతులు కల్పించాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహించరాదన్నారు. ట్రాన్స్‌పోర్ట్ వ్యక్తులతో మాట్లాడి ఎప్పటికప్పుడు ధాన్యం మిల్లర్లకు చేరవేయాలన్నారు. ఆయన వెంట తహసీల్దారు శ్రీనివాస్‌రావు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

ఆలేరురూరల్ : మండలంలోని శారాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి 1979–80 బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని కుటుంబ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కా ర్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం అంజిరెడ్డి, రామనర్స య్య, సుదర్శన్, రాములు, వాసుదేవ రాజు, భా రతమ్మ, రవీందర్, భిక్షపతి, రాములు పాల్గొన్నారు.

15న జలదీపోత్సవం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణస్వామి దేవాలయంలో ఈ నెల 15న లక్ష్మీనారాయణస్వామి భజన మండలి ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి జలదీపోత్సవాన్ని నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ అంకం వినోద్, భజనమండలి అధ్యక్షుడు బత్తుల మహేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం స్వామివారి మేలుకొలుపు, ధ్వజారోహణం, లక్ష పుష్పార్చన, సాయంత్రం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సతీమణి కిరణ్‌జ్యోతి జలదీపోత్సవాన్ని ప్రారంభిస్తారన్నారు. అదేవిధంగా కనుముకుల గ్రామంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు, సాయంత్రం సహస్ర దీపోత్సవాన్ని నిర్వహించనున్నట్లు దేవాలయకమిటీ సభ్యులు కోట మల్లారెడ్డి, పుష్పలత తెలిపారు.

భక్తిశ్రద్ధలతో గంధం ఊరేగింపు



పూల చాదర్ సమర్పిస్తున్న నిర్వాహకులు

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రం భువనగిరిలోని ఐదు దర్గాల ఉర్సు ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. మొదటి రోజు హజ్రత్ సిరాజ్ ఉద్దీన్ ఔలియాఖాద్రి గంధం ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సందర్భంగా ముస్లింలు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి పూలచాదర్ సమర్పించారు. వారం రోజుల పాటు ఉత్సవాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

సమాజంపై అవగాహన అవసరం


చౌటుప్పల్ : విద్యార్థులు సమాజంపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని చౌటుప్పల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు న్యాయమూర్తి మహతీవైష్ణవి సూచించారు. బాలల దినోత్సవం సందర్భంగా బుధవారం చౌటుప్పల్ పట్టణంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు లీగల్‌సెల్ అథారిటీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ బాలల హక్కులు, చట్టాలను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలన్నారు. చట్టాల గురించి తెలుసుకుంటే భవిష్యత్‌లో ఏవైనా ఇబ్బందులు వస్తే సునాయసంగా ఎదుర్కోవచ్చన్నారు. ఈ విషయంలో సలహాలు ఇవ్వడానికి మండల లీగల్ అథారిటీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక అంశాలపై కూడా దృష్టిసారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరోజమ్మ, చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షుడు తాడూరి పరమేష్, కార్యదర్శి జెల్ల రమేష్, ప్రతినిధులు ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, తడక మోహన్, జక్కర్తి శేఖర్, ఎండి.ఖయ్యూంపాష, జంగయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థికి బహుమతి అందజేస్తున్న న్యాయమూర్తి మహతీవైష్ణవి

కాటమయ్య పండుగ ప్రారంభం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో కాటమయ్య పండుగ వేడుకలు బుధవారం ప్రారంభమయ్యాయి. సూరమాంబ–కంఠమహేశ్వరస్వామి కళ్యాణ, బోనాల మహోత్సవ వేడుకల్లో భాగంగా మొదటి రోజు కాటమయ్య ఆలయంలో గౌడ కులస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు బత్తుల లక్ష్మయ్య, అధ్యక్షుడు చింతకింది అంజయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ సందగళ్ల విజయ, ప్రతినిధులు తొర్పునూరి మల్లేశం, చెవగోని వెంకటేశం, ఊడుగు శ్రీనివాస్, సత్యనారాయణ, తొర్పునూరి బాబు, రమేష్, మల్లేష్, ఓరుగంటి మహేందర్, అశోక్, బాలకృష్ణ, పాండు, శ్రీనివాస్, సత్యనారాయణ, రవి, రమేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభ వేడుకలో పాల్గొన్న గౌడ కులస్తులు

పిల్లల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి

మోత్కూరు : పిల్లల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి.ప్రభా జస్టిస్ అన్నారు. బుధవారం కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహం అవసరమన్నారు. సమావేశంలో తల్లిదండ్రులు కాంబోజు మహేందర్, మదూరి వెంకట్‌రెడ్డి, కొల్లూరి మల్లేష్, శ్వేత, ఎడ్ల జ్యోతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉత్కంఠగా జోనల్‌స్థాయి క్రీడా పోటీలు

రాజాపేట: రాజాపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న 10వ జోనల్‌స్థాయి క్రీడాపోటీలు ఉత్కంఠంగా సాగుతున్నాయి. ఖోఖో, వాలీబాల్, టెన్నికాయిట్, బ్యాడ్మింటన్ బ్యాచులు ఫైనల్‌కు చేరడంతో బుధవారం ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డారు. గెలుపొందిన జట్లుకు స్థానిక ప్రిన్సిపాల్ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ రాజు బహుమతులు అందజేశారు. క్రీడాపోటీలను జోనల్ ఆఫీసర్ విద్యారాణి, డీసీఓ జగదీశ్వర్‌రెడ్డి, క్రీడల సమన్వయ కర్త జీ శ్రీనివాస్, పీడీ వెంకటేశ్వర్లు, జేవీపీ శోభారాణి, పీఈటీ శృతి పర్యవేక్షించారు.



వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు



వాలీబాల్ ఫైనల్‌లో గెలుపొందిన రాజాపేట జట్టు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వలిగొండ : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, పాశం సత్తిరెడ్డి, నూతి రమేష్, సతీష్, చిలుగూరి సత్తిరెడ్డి, రవి, సహదేవ, కిష్టయ్య పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో డిసెంబర్ 15, 16, 17తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం జిల్లా తృతీయ మహాసభలకు సంబంధించి వాల్ పోస్టర్లను బుధవారం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి కరుణాకర్, పాష, బండారు నర్సింహ, రామేశ్వరి, దాసు, ధర్మ య్య, అంజిరెడ్డి, సురేందర్‌రెడ్డి, మల్లేశం, ఈదయ్య, జంగయ్య, రేష్మ, స్వామి, ధర్మారెడ్డి పాల్గొన్నారు.

కాళోజీ నారాయణరావుకు ఘన నివాళి

యాదగిరిగుట్ట: మండల కేంద్రంలో ప్రజా కవి కాళోజీ నారాయణ రావు వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తన నివాసంలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, యాదగిరిగుట్ట మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు తదితరులున్నారు.

మోత్కూరు : మండల కేంద్రంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ప్రజా కవి కాళోజీ వర్ధంతి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు నిలిగొండ మచ్చగిరి, చెరుకు ఉప్పలయ్య, కోల రాములు, బొబ్బెలి భిక్షం, బోడ శ్రీరాములు, బైరు యాకస్వామి పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట: కాళోజీ నారాయణరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీర్ల ఐలయ్య

ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేయాలి

గుండాల : ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేయాలని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ కె.లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఆ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్‌ను వినియోగించొద్దన్నారు.కార్యక్రమంలో వందేమాతరం ఫౌండర్ రవీందర్‌రావు, ఎర్త్ క్లబ్ మెంటర్ టీచర్ జె.రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఉపాధ్యాయులు బాలరాజు, రవి, నిజామ్, ఝాన్సీరాణి, గంగాభవాని, కృష్ణయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ కుట్ర పూరిత చర్యలకు పాల్పడుతోంది

భువనగిరి : బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ పార్టీ కుట్ర పూరిత చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ పట్టణ, మండల కమిటీ అధ్యక్షులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు అన్నారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి నోటీసులు రాలేదని కాంగ్రెస్ పార్టీ కావాలనే తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీ నివాస్, బబ్లూ, రహీం, మహేష్, సైదులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వేపై ప్రభుత్వానికే స్పష్టత లేదు

● మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత

భువనగిరి: రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర సర్వేపై స్పష్టత, ప్రణాళిక లేదని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క రోజులోనే సమగ్ర కుటుంబ సర్వే చేశామన్నారు. సర్వే కోసం 60 రోజులు సమయం పెట్టడంతో ప్రజలు తమ పనులు మానుకొని ఉండాల్సిన పరిస్థితి ఎదురైందన్నారు. సమగ్రమైన ప్రణాళిక లేకపోవడంతో సర్వే సక్రమంగా సాగడం లేదన్నారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడే భాష తీరు మార్చుకోవాలన్నారు. ఈ సమావేశంలో మాజీమున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు జనగాం పాండు, మాజీ జెడ్పీటీసీ బీరు మల్లయ్య, నాయకులు సత్యనారాయణ, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గొంగిడి సునితామహేందర్‌రెడ్డి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మోత్కూరు : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలానికి చెందిన 21మందికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కేంద్రంలోని అతిథి గృహంలో లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడిన కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులకు బుద్ధి రాలేదన్నారు. గత ప్రభుత్వం నీటి పారుదల, వ్యవసాయం, సంక్షేమ రంగాలను సర్వనాశనం చేశారని విమర్శించారు. నిరంతరం ప్రజల మధ్యన తిరిగే సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, మోత్కూరు సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యురాలు పోలినేని ఆనందమ్మ, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సామేల్

గోద యాదగిరి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

యాదగిరిగుట్ట: గోద యాదగిరిగౌడ్ ఆశయాలను నేటి యువత, ఉద్యమకారులు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. బుధవారం గోద యాదగిరి 25వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో పార్టీ కార్యాలయం ఎదుట ఉన్న ఆయన స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం గుండ్లపల్లి నిర్వహించిన సంతాప సభలో పాల్గొని మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, బండి జంగమ్మ, ఏశాల అశోక్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు పేరబోయిన పెంటయ్య, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు బబ్బూరి శ్రీధర్, మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, పేరబోయిన మహేందర్, రాములు, రాజు, బంగారి, చెక్క వెంకటేష్, ఎల్లంకి మహేష్, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గోద శ్రీరాములు

సంక్షిప్త సమాచారం

ఉచిత వైద్యశిబిరం

భువనగిరి రూరల్ : మండలంలోని తాజ్ పూర్ గ్రామంలో సుమంత్ కంటి దవాఖాన సహకారంతో బీఆర్ఎస్ నాయకుడు ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు, డాక్టర్ సుమంత్ రెడ్డి ఓంప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా టి. ఈశ్వర్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.

ఆర్థికసాయం అందజేత

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లి గ్రామానికి చెందిన ఎడిజర్ల సత్తయ్య ఇటీవట అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం మాజీ సర్పంచ్ బట్కీరు బీరప్ప మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ. 10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామిడి నర్సింహ్మరెడ్డి, ఎల్లయ్య, బాల్‌రాజ్, మనోహర్,మహేందర్,భాను పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపిక

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు అథ్లెటిక్స్ విభాగంలో రా ష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. భువనగిరి జరిగిన ఎంపిక పోటీల్లో 200మీటరు విభాగంలో మేకల చరణ్య మొదటి బహుమతి, 100 మీటరు విభాగంలో కమ్మపాటి నందిని మూడవ బహుమతి సాధించారు.

గుండెపోటుతో సీపీఐ నేత చేరాల నర్సింహ మృతి

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ సీపీఐ నాయకుడు, మాజీ మండల కార్యదర్శి చేరాల నర్సింహ (80) బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. చేరాల నర్సింహ మృతదేహాన్ని సీపీఐ నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండలకార్యదర్శి గోడశ్ల నాగభూషణం, పబ్బు యాదయ్య, కృష్ణమూర్తి, సాయిరెడ్డి, వలందాసు సోమయ్య, రాములు, శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకే టాలెంట్ టెస్ట్

మోత్కూరు : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే టాలెంట్ టెస్ట్‌లు దోహదపడతాయని రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహ రెడ్డి అన్నారు. మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులను పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు దేవినేని అరవిందరాయుడు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు భాస్కరాచారి, ఉపాధ్యాయులు ఎ.వెంకటాచారి, సుధీర్‌కుమార్, లలితకుమారి, రామ్‌ప్రసాద్, రామకృష్ణ, ఉప్పలయ్య పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే సేవా భావాన్ని అలవర్చుకోవాలి

రామన్నపేట : విద్యార్థి దశ నుంచే సేవా భావాన్ని అలవర్చుకోవాలని వివేకానంద హైస్కూల్ కరస్పాండెంట్ తిరుగుడు మల్లికార్జున్ అన్నారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సేకరించిన రూ.1, 08, 671లను బుధవారం ఐటీఆర్ఆర్‌ఓడీడీ సంస్థ వారి ఎస్ఓహెచ్ ఫౌండేషన్ ప్రతినిధి పద్మకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశం, అస్మా, నాగరాజు, శాంతి, సునీత, పావని, రాజేశ్వరి, అనిత, సాహితీ, అశ్విని, మమత, సరిత, గాయత్రీ, ముత్యాలు, భార్గవి, విజయ, జోసెఫ్, వెంకట్‌కాంబ్లీ, విద్యాసాగర్, ధనలక్ష్మి పాల్గొన్నారు.

మూఢనమ్మకాలను ప్రోత్సహిస్తున్న వారిని శిక్షించాలి

భువనగిరిటౌన్ : మూఢనమ్మకాలను ప్రోత్సహిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని జన విజ్ఞాన వేదిక జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. బుదవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఇటీవల మోత్కూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, నిజామాబాద్ జిల్లా మక్లూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మంత్రాలను ప్రోత్సహించే విధంగా జరిగిన సంఘటనలపై ప్రతిఒక్కరూ స్పందించాలన్నారు. సమావేశంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు జిట్టా భాస్కర్ రెడ్డి, తూపల్లి సత్తిరెడ్డి, జిల్లా నాయకులు మేకల బాలు తదితరులు పాల్గొన్నారు.